# ప్రజల ప్రాణాలతో హోటల్ల చెలగాటం




- మెడికల్ విద్యార్థులకు ఫుడ్ పాయిజన్
- విషాన్ని చిమ్ముతున్న రెస్టారెంట్లు
- భద్రతా, శుభ్రతా లేకుండా వంటకాలు
- ఫుడ్ అనుమతులున్నా నిర్లక్ష్యమే
- అనుమతులు లేనివి మరెన్నో
- అధికారుల నిరంతర పర్యవేక్షణ అవసరం
- డెస్టినేషన్‌ను మూసేసిన జిల్లా అధికారులు

**గోదావరిఖని, జూన్ 13 (కొమురం భీమ్ న్యూస్) :** అందమైన లైట్లు... అద్దాల మెరుపులు... చూపిస్తూ... ప్రజలను ఆకర్షించేంత సుందరంగా హోటల్లు, రెస్టారెంట్లను మొదలుపెడుతూ... ప్రజలకు మాత్రం విషాన్ని అందిస్తున్న సంఘటనలు పెద్దపల్లి జిల్లాలో పరిపాటిగా మారింది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ.. జేబులు నింపుకుంటున్నారనే వాదనలు భలంగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు శుక్రవారం రాత్రి గోదావరిఖని పట్టణం సింగరేణి మెడికల్ సైన్సెస్ కళాశాలలో మెడిసిన్ చదువుతున్న విద్యార్థులు వారి స్నేహితుని పుట్టిన రోజును పురస్కరించుకొని స్థానిక డెస్టినేషన్ రెస్టారెంట్‌లో ఫుడ్ తీసుకోవడం జరిగింది. తీసుకున్న ఫుడ్‌ను కళాశాలకు వెళ్లి భోజనం చేసిన 11మంది విద్యార్థులు తిన్న వెంటనే అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలతో ఆసుపత్రికి పరుగులు తీశారు. స్థానిక జిజిహెచ్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. పరీక్షలు జరిపిన వైద్యులు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని, వారికి వైద్యం అందించామని తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడా ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ఫుడ్ పాయిజన్ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారులు రెస్టారెంట్‌కు శనివారం హోటల్ లో తనిఖీలు నిర్వహించారు. చికెన్ మందీ తిన్న తర్వాత కొంతమంది సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ విద్యార్థులకు వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించాయని, ఉదయం వారు



ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందారని సమాచారం అందింది. అందిన సమాచారంపై వెంటనే మెడికల్ కాలేజ్ హాస్టల్‌ను సందర్శించి, ప్రభావిత విద్యార్థులతో వివరంగా మాట్లాడడం జరిగింది. అలాగే వారికి చికిత్స అందించిన వైద్యుడితో కూడా మాట్లాడారు. అనంతరం వారు ఆహారం కొనుగోలు చేసిన రెస్టారెంట్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఆ రెస్టారెంట్ పేరు డెస్టినేషన్ ఆ సంస్థ యొక్క ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ నంబర్ 13623020000134 తనిఖీ సందర్భంగా క్రింది ఉల్లంఘనలు గుర్తించారు. వంటగది ప్రాంతంలో ఈగల అధిక సంచారం గమనించబడింది. వంటగది లోపలు, బయట ఎలుకలు స్వేచ్ఛగా తిరుగుతూ కనిపించాయి. వంట కోసం ఉపయోగిస్తున్న నూనెను టిపిసి మీటర్ ద్వారా పరీక్షించగా, దాని విలువ అనుమతించబడిన 25% పరిమితిని మించిపోయినట్లు గుర్తించబడింది. వంటగదిలో ఉన్న మయోనైస్‌ను ముడి గుడ్లతో తయారు చేసినట్లు అనుమానం వ్యక్తమైంది. భోజనశాల అంతటా దుర్వాసన వ్యాపించి ఉన్నట్లు గమనించబడింది. మొత్తంగా పరిశీలించగా, ఆ రెస్టారెంట్ అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితుల్లో నిర్వహించబడుతున్నట్లు గుర్తించబడింది. తీసుకున్న చర్యలు ప్రయోగశాల విశ్లేషణ కోసం ఆహార నమూనాలు సేకరించబడ్డాయి. అడ్జుడికేషన్ ప్రక్రియ కోసం షెడ్యూల్-IV ఉల్లంఘనల తనిఖీ నిర్వహించ బడిందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెస్టారెంట్ నిర్వహణకు అనర్హమని స్పష్టంగా తేలినందున, ఆ సంస్థను తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. కార్యకలాపాలను తిరిగి ప్రారంభించే ముందు తప్పనిసరిగా చేపట్టవలసిన అన్ని సవరణలు మరియు పరిశుభ్రతా చర్యల గురించి యాజమాన్యానికి వివరంగా తెలియజేయడం జరిగిందన్నారు.

### అనుమతులు లేని వాటిపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని ప్రాంతంలో ఇప్పటికే అనే హోటల్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించి మూసివేయడం జరిగింది. ఈ మధ్యకాలంలో ఎన్టీపీసీ జెజె, హైకింగ్ లాంటి పెద్ద రెస్టారెంట్లు కూడా శుభ్రత పాటించకుండా హోటల్లను నిర్వహించడంపై చర్యలు తీసుకున్నారు. కానీ, కొన్ని హోటళ్ళు అనుమతులు లేకుండా నిర్వహిసస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించి శుభ్రత ప్రమాణాలు నాణ్యమైన ఆహార్యం అందించని రెస్టారెంట్లు, హోటళ్ళు, స్వీట్ హౌజ్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలను హరించే విధంగా కొనసాగిస్తున్న వారిపై పూర్తిగా శాశ్వతంగా మూసివేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## అక్రమ అరెస్టులను ఖండించండి

■ ఐ కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ జివిల్‌బికెఎస్-ఐఎఫ్‌టియు

**గోదావరిఖని, జూన్ 13 (కొమురం భీమ్ న్యూస్) :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా వెళ్లిన కార్మిక నాయకులను అరెస్టు చేయడాన్ని పండిస్తూ గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు. కార్యాలయం లో గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ మాట్లాడుతూ... శనివారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శ్రీరాంపూర్ పర్యటనకు వస్తున్న సందర్భంగా సింగరేణి యాజమాన్యం అన్ని యూనియన్లతో పాటు +ాదీఖూ -×ఖీఖ కు ఆహ్వానం పంపింది. ఇట్టి కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర నాయకుడు డి బ్రహ్మానందం, సంతోష్, శంకర్ లు పాల్గొనడానికి వెళ్లారు. ఈ కార్యక్రమం వద్ద ఉన్న పోలీసులు ఈ ముగ్గురి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టులను ఐ ఎఫ్ టీ యు గా మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. సింగరేణి యాజమాన్యం ఆహ్వానం మేరకు మాత్రమే మేము ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ భట్టి విక్రమార్క కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లడం జరిగింది. కానీ పోలీసులు అత్యుత్సాహంతో అరెస్టులకు పూనుకున్నారు. సింగరేణి యాజమాన్యం దృష్టికి కూడా తీసుకు వెళ్ళటం జరిగింది. కానీ వారూ కూడా స్పందించలేదు. సింగరేణి అధికారులు ఇట్టి విషయాన్ని పరిశీలించి పోలీస్ అధికారులతో మాట్లాడి బ్రహ్మానందం, సంతోష్, శంకర్ లను విడుదల చేయించాలని డిమాండ్ చేస్తున్నాము. ఇట్టి అరెస్టులకు సింగరేణి యాజమాన్యం పోలీసులు బాధ్యత వహించాలి. పోలీసుల వైఖరిని సింగరేణి కార్మిక వర్గమంతా మక్తకంఠంతో ఖండించాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో జీ ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, నాయకులు ఐ రాజేశం, ఎం దుర్గయ్య, చింతల శేఖర్, పోగుల శేఖర్, ఉప్పులేటి ప్రభాకర్, రాఘవచారి, సంతోష్. తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సమావేశానికి గంగారపు లింగమూర్తి ఆహ్వానం

■ సింగరేణి ఎస్సీ, ఎస్టి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



**గోదావరిఖని, జూన్ 13 (కొమురం భీమ్ న్యూస్) :** ఈనెల 16 మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ నిర్వహించే సమావేశానికి సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి కి ప్రత్యేకంగా ఆహ్వానించారు. సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు మహిళా ఉద్యోగులకు సంబంధించిన ప్రమోషన్లు రిజర్వేషన్లు ఇతర సమస్యలు దళిత ఉద్యోగులకు దక్కాల్సిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ కల్పించడంలో అవకాశాలపై చర్చించి సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. సింగరేణి పరిధిలోని ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు ప్రమోషన్లు ఉద్యోగ ఖాళీల నియామకాలపై ఉద్యోగులకు గల అనుమానాలు వివరాలు తనకు తెలుపాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ సమక్షంలో సింగరేణి యాజమాన్య ద్వారా రావలసిన హక్కులు ఖాళీలు ప్రమోషన్లు నియామకాలు పలు సమస్యలపై చర్చించి సానుకూల నిర్ణయాలు వచ్చేలా కృషి చేస్తానని గంగారపు లింగమూర్తి తెలిపారు.



## పదోన్నతి పొంది, బదిలీపై వెళ్తున్న మ్యాథ్యూస్ జాన్సన్ కు 2 ఇంక్లైన్ గని ఉద్యోగుల ఘన సన్మానం

**గోదావరిఖని, జూన్ 13 (కొమురం భీమ్ న్యూస్) :** ఆర్జీ-1 గోదావరిఖని రెండవ గని అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పొంది 11 ఇంక్లైన్ గని మేనేజర్ గా వెళుతున్న మ్యాచ్ జాన్సన్‌కి శనివారం 2వ గని పై జరిగిన సమావేశంలో ఉద్యోగులు, అధికారులు శాలువా, పూలమాలలు, జ్ఞాపికలతో ఆత్మీయంగా సన్మానించారు. పి. రవి హెడ్ ఓవర్ మెన్, వర్క్ ఇన్స్పెక్టర్ మైనింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాక్టింగ్ మేనేజర్ దొంత వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. డిప్యూటీ మేనేజర్ గా జాన్సన్ గని కార్మికులకు చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు రంగు శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, పెంచాల తిరుపతి బీసీ సంఘం నాయకులు, వెంకటరెడ్డి, అధికారులు ఓర్ మెన్లు సత్యనారాయణ, మధు బాబు, అన్వేష్, శివ సాయి, నవీన్, సెక్షన్ ఇంచార్జ్ ఎస్.కె సల్మాన్ ఖాన్, ఫిట్ ఇంజనీర్ కోల మల్లేశం, అండర్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై బిఆర్ఎస్ నేత కన్నెర్ర

- ఆర్జీ-1 జియం కార్యాలయం ముందు ధర్నా
- అధికారులకు వినతిపత్రం



**గోదావరిఖని, జూన్ 13 (కొమురం భీమ్ న్యూస్) :** సింగరేణి కార్మికులకు మెడికల్ బోర్డ్ నిర్వహించుట, మారు పేర్ల సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి యాజమాన్యం మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విఠల్ నగర్ హనుమాన్ టెంపుల్ నుండి ఆర్జీ-1 జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కార్మిక నేత కౌశిక్ హరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల ప్రయోజనం దృష్ట్యా అనేక ఇబ్బందులు, న్యాయపరమైన అడ్డంకులను తొలగించుకొని అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులను మెడికల్ ఇన్వాలిడేషన్ చేసి వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలలో ఆనందం నింపడం జరిగింది. మనకున్న సమాచారం ప్రకారం కారుణ్య నియామకాల ద్వార సుమారు 19 వేల మంది యువకులు సంస్థలో చేరడం జరిగింది. తెలంగాణకు మణి దీపం అయిన సింగరేణి సంస్థ అనేక వేల ఇళ్ళలో దీపం వెలిగించింది. పలితంగా కార్మికులు భరోసాతో సంస్థ అభ్యున్నతికి రెట్టించిన కార్యదీక్షతో నిర్దేశిత లక్ష్యాలను అందుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలోనే 2023 లో తెలంగాణ లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎటువంటి విధాన పరమైన నిర్ణయం తీసుకోకుండానే గత 26 నెలలుగా మెడికల్ బోర్డ్ నిర్వహించకపోవడం మూలంగా కార్మిలు తీవ్రంగా నష్టపోతున్నారు. 24 నెలల సర్వీసు నిబంధన మూలంగా 26 నెలల కాలంలో వేలాది మంది కార్మికులకు కారుణ్య నియామకాలు అనేవి అందని ద్రాక్షల తయారైంది. కార్మికులు తీవ్రమైన మానసిక వేదనకు గురి అవుతున్నారు ఈ విష-యంలో యాజమాన్యం ఎటువంటి ప్రకటన చేయకపోవడం వలన కారుణ్య నియామకాలు సంస్థలో ఉంటాయా? ఉండవా? అనే తీవ్రమైన గందరగోళ పరిస్థితులు ఏర్పడినాయి. గతంలో మెడికల్ బోర్డుకు పిలిచిన కార్మికులను అన్ ఫిట్ గాని ఫిట్ గాని చేయకుండా నెలల తరబడి కాలయాపన చేయడం మూలంగా కార్మిక కుటుంబాలు ఆర్థికంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి దీనికి తోడు అనేక ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని మారుపేర్ల సమస్య నాన్చివేతకు గురవుతోంది వందలాది మంది కార్మికుల పిల్లలు దిక్కు తోచని స్థితిలో సతమతమవు తున్నారు . వారికి ఆత్మాహత్యాలు తప్ప మరోక దారి కనిపించని స్థితి ఏర్పడింది. అనేక హామీలు వాగ్దానాలు చేసి కార్మికుల ఓట్టు కొల్లగొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో కార్మికులకు పంగనామం పెడుతుంది ఈ స్థితిలో కార్మికుల సమస్యలపై దీ=ూ పోరాటం చేయక తప్పని స్థితి నెలకొంది. ఈ నేపథ్యం లోనే దీ=ూ పార్టీ ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి కార్మిక కుటుంబాలతో +వీ కార్యాలయాల ముందు నిరసన చేసి యజమాన్యం ,ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకురావడం జరుగుతుంది. ఈ క్రమంలో కారుణ్య నియామకాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాము ఈ క్రమంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసిన స్థానిక శాసన సభ్యులు, పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ క్రమంలో వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము. కార్మికులంతా ఐక్యంగా పోరాటాలలో పాల్గొనాలని కోరుతున్నాం" కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ లతా ,కార్పొరేటర్ లు మందల కిషన్ రెడ్డి,నిమ్మరాజుల రజిని రవి,మాజీ కార్పోరేటర్ కాల్వ శ్రీనివాస్,జనగామ కవితా సరోజిని,పెంచికల రమ్య యాదవ్,పొన్నం రాజమణి,బసవరాజు గంగ రాజు,ఎంచర్ల మహేష్,బత్తిని సతీష్,మాదాసి శ్రీనివాస్,నాగరాజు,గాలెంకి ప్రసాద్,పున్నం శశి కుమార్,మద్దికుంట శంకర్,చింతకింది సంపత్,కటుకు ప్రవీణ్,గడపురం కళ్యాణ్,గూడెల్లి రాంచందర్,వినయ్,నిమ్మరాజుల సాగర్,కరివేద శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ రెడ్డి,కుక్క గంగ ప్రసాద్,గడ్డం శంకర్,స్ శివరాత్రి గంగాధర్,మేకల శ్రీనివాస్ యాదవ్,మమ్మునూరి అనిల్,ఉప్పు సాయి కుమార్,గౌస్ బాబా,రేణుకుంట్ల సురేష్,నర్వట్ల సతీష్,మాడిశెట్టి రవి టీబీజీకేఎస్ నాయకులు మామిడి తిరుపతి,హరి ప్రసాద్,అనిల్ రెడ్డి,బొడ్డు రమేష్,పర్లపెల్లి అభిషేక్,చిక్కుడు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అసలు ఓట్లు తొలగించే కుట్ర: కెటిఆర్

**రాజన్న సిరిసిల్ల, జూన్ 13 (కొమురం భీమ్ న్యూస్) :** తెలంగాణలో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. 'సర్' పక్రియను బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈరోజు (శనివారం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్‌లాగా దొంగ ఓట్లతో గెలవాలని తాము అనుకోమని కేటీఆర్ తేల్చిచెప్పారు. రైతుభరోసా వేయకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ రైతన్నలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. 420 హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించారని ఎద్దేవా చేశారు. 'సర్' పేరుతో దొంగ ఓట్లతో అసలైన ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

విలేకరులు కావలెను
తెలుగు ఉమ్మడి రాష్ట్రాల్లో ప్రజాధరణ పొందుతూ... ప్రజల పక్షపాతిగా పని చేస్తున్న (మీ) మన దిన పత్రికను ఆదరిస్తున్న పాఠకులకు కృతజ్ఞతలు...



ప్రజా సమస్యలపై అవగాహన, ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు, ప్రభుత్వాల నిర్లక్ష్యంపై పోరాడాలనే కసి ఉన్న ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం.
తెలుగు ఉమ్మడి రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజక వర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
కొమురం భీమ్ తెలుగు దినపత్రిక
సంప్రదించగలరు : 85220 24855

